❖ "నేను శ్యామల" అనేదే మొట్టమొదటి **మూఢ** విశ్వాసము.

మిగతా విశ్వాసాలన్నీ దాన్ని **పట్టుకుని** వ్రేళ్లాడేవే.

❖ సామాన్యులు - **సామాన్య విషయాల్లో** పడే గందరగోళం కంటే;

ఆధ్యాత్మికులు - **ఆధ్యాత్మిక విషయాల్లో** పడే గందరగోళమే ఎక్కువ.

❖ తనను తనలో చూసుకుంటే - **ఆత్మ దర్శనం.**

తనను ఇతరులలో చూసుకుంటే - **విశ్వరూప సందర్శనం.**

❖ **అవసరం** మేరకు మాట్లాడేవాడు,

మాట్లాడినా.... మాట్లాడని వాడే. "**మౌనియే**".

❖ ఈ శరీరంలో నుంచి ఏది **ఖాళీ** అయితే.,

ఈ శరీరం **శవం** అయిపోతున్నదో.... అదే 'నేను'.

❖ నాట్య శాస్త్రమును అభ్యసించినవాడే **నాట్యము** చేయునట్లు,

సిద్ధి పొందిన వాడే **సాధన** చేయగలడు.

❖ **మరణం** అంటే - ప్రపంచంలో **తాను** ఖాళీ అయిపోవడం.

**మోక్షం** అంటే - **తనలో** ప్రపంచం ఖాళీ అయిపోవడం.